క్లుప్తంగా

గుంతలు పూడ్చాలని ధర్నా



రాస్తారోకో చేస్తున్న నాయకులు

వలిగొండ : మండలకేంద్రం సమీపంలోని మూసీ వంతెనపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శుక్రవారం వంతెనపై సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యూరి రామ్ చంద్రమ్, కొండె కిష్టయ్య, గర్దాసు నర్సింహ, యాదగిరి, రవీందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,లక్ష్మయ్య, కృష్ణ, కిష్టయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

రామన్నపేట : మండల కేంద్రంలోని 2వ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, వార్డు సభ్యురాలు జహేరాగపూర్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జాడ సంతోష్, సయ్యద్ ఖదీర్, అబ్దుల్, ఇంతియాజ్, బాఖర్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ల పంపిణీ

మోత్కూరు : ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో నివాస గృహాలు దెబ్బతిన్న 50 కుటుంబాలకు రెడ్‌క్రాస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం టార్పాలిన్లు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి మాట్లాడుతూ విపత్తు సమయాల్లో రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. రెడ్‌క్రాస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా డైరెక్టర్లు ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, మెట్టు మంగేష్, వెంకటరెడ్డి, రవి, నాగార్జున్‌రెడ్డి, బీసు మత్స్యగిరి, బుర్ర రవి, ఎండీ రఫీ, పాండు, పొడిచేడు సర్పంచ్ పేలపూడి మధు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుర్కపల్లి : ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అలుగులు పోస్తున్న పలు చెరువులను ఆయన పరిశీలించారు. గంధమల్ల చెరువు అలుగ వద్ద వాగు దాటుతున్న ప్రజలను వాగు దాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగులు, కాలువలు ఉధృతంగా పారుతున్నాయని ప్రజలు సాహసం చేసి వాగులు దాటడానికి ప్రయత్నించొద్దని తెలిపారు. కూలే దశలో ఉన్న ఇళ్లలో ఉండొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.


దుండగులను గుర్తించి శిక్షించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : ఆంజనేయస్వామి విగ్రహంపై మూత్ర విసర్జన చేస్తూ వీడియోలు తీసి సోషల్‌మీడియాలో వైరల్ చేస్తూ హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్న దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగశాస్త్రి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు కటకం తుకారాం, బల్లా దుర్వాసులు, ఎలగందుల నర్సింహ, మహేశ్‌కుమార్, చక్రపాణి, నాగయ్య, గోవర్ధన్, యాదగిరి, భోగ చంద్రశేఖర్, రమేశ్, విష్ణు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

భువనగిరి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక జెడ్పీ కార్యాలయం ఎదుట ఆయా పాఠశాలల స్వీపర్లు చేస్తున్న సమ్మె శుక్రవారం 32రోజులకు చేరింది. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం నాయకులు గాదె చంద్రయ్య, పద్మ, కోడారి లక్ష్మి, భిక్షపతి, నర్సమ్మ, విజయ పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి వర్ధంతిని శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాల్వేరు అశోక్, జమీరొద్దీన్, బట్టి క్రిష్ణమూర్తి, మహ్మద్ ఎజాజ్, మహ్మద్ మహబూబ్‌అలీ, మహ్మద్ జానీ, సంగిశెట్టి బాబు, మల్లేష్, లింగస్వామి, నర్సింహ,ఇంతియాజ్, అంజయ్య, నర్సింహ, సలీం, అంజయ్య పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

బొమ్మలరామారం : కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని ప్రజా సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్, మైలారం నర్సింహ, సుదర్శన్, రమేష్, యాదగిరి, ఆశయ్య, స్వామి పాల్గొన్నారు.

నడుద్దామన్నా నడవలేం

- బురదమయంగా కక్కిరేణి – మాంధ్ర గ్రామాల మధ్య రోడ్డు
- వర్షాకాలం వస్తే అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- బీటీ రోడ్డు వేయాలని వేడుకోలు



బురదమయంగా మారిన కక్కిరేణి - మాంధ్ర మధ్య ఉన్న మట్టి రోడ్డు

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి–మాంధ్ర గ్రామాల మధ్య ఉన్న మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారింది. కనీసం నడుద్దామన్నా నడవలేనంతా అధ్వానంగా తయారైంది. బురదమయమైన ఈ రోడ్డుగుండా రాకపోకలు సాగించడానికి ప్రజలు నరకయాతన పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

రామన్నపేట మండలం కక్కిరేణి, నార్కట్‌పల్లి మండలంలోని మాంధ్ర గ్రామాల మధ్య 5కి.మీ మేర మట్టిరోడ్డు ఉంది. ఈ రోడ్డు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖ పరిధిలోకి వస్తుంది. సూరారం, బాచుప్పల, ఎన్నారం, తుర్కపల్లి, కక్కిరేణి గ్రామాల ప్రజలు నార్కట్‌పల్లి, నల్లగొండ పట్టణాలతో పాటు మాంధ్ర పరిసర గ్రామాలకు వెళ్లేందుకు ఈ మట్టి రోడ్డుగుండానే రాకపోకలు సాగిస్తుంటారు. కక్కిరేణి గ్రామానికి చెందిన చాలామంది రైతులు తమ వ్యవసాయ భూములు వద్దకు ఈ మట్టిరోడ్డే దిక్కు. అయితే ఈ రోడ్డు వెంట పొలాలో ఎక్కువైన నీరు రోడ్డు మీదికి రావడంతో పాటు వర్షాలకు రోడ్డంతా బురదమయంగా మారుతోంది. కాగా గత ఏడాది గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నిధులతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు.

రోడ్డు మరమ్మతులకు రూ. 10లక్షలు

కక్కిరేణి–మాంధ్ర గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతుకలు ఫ్లడ్‌డ్యామేజీ కింద ప్రభుత్వం రూ. 10లక్షలు మంజూరు చేసింది. టెండర్లు కూడా పూర్తయ్యాయి. కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన పైపులు, మెటీరియల్‌ను చేరవేర్చారు. కానీ వర్షాలు మొదలవడంతో పనులు నిలిచిపోయాయి. పొలాల వద్దకు ఎరువులు, విత్తనాలను తీసుకు వెళ్లడానికి కూలీలు పోవడానికి వీలు కావడం లేదని వీలైనంత త్వరగా మరమ్మతు పనులు చేయించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి



కక్కిరేణి–మాంధ్ర గ్రామాల మధ్య 30ఏళ్ల క్రితం మట్టి రోడ్డు వేశారు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డంతా బురదమయం మారుతోంది. రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా ఉంటుంది. ద్విచక్రవాహనాలపై విత్తనాలు, ఎరువుల బస్తాలు తీసుకు పోవడానికి వీలు కావడం లేదు. రోడ్డు ఎత్తుపెంచి మెటల్ లేదా బీటీ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నాం.

– నడిగోటి నరేష్, రైతు, కక్కిరేణి

ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాం



రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాం. తక్షణ మరమ్మతులకు రూ. 10లక్షలు మంజూరు చేయించారు. టెండర్లు కూడా పూర్తయ్యాయి. గుంతలలో మొరం పోసే పనులు వర్షాలు తగ్గాక మొదలు పెట్టే అవకాశం ఉంది. బీటీ లేదా మెటల్ రోడ్డుకు అవసరమైన నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరుతున్నాం.

– పిట్ట క్రిష్టారెడ్డి, సర్పంచ్, కక్కిరేణి

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహేందరన్న యువసేన ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో లైసెన్స్ మేళాను నిర్వహించారు. ఈ మేళాకు దాదాపు మూడు వేల మందికి పైగా యువకులు డ్రైవింగ్ లైసెన్స్‌లను దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ లైసెన్స్‌లను అందజేస్తామన్నారు. తన స్వంత ఖర్చులు రూ.60లక్షలతో నిరుద్యోగులకు ఉచిత కోచింగ్, రాష్ట్ర స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు, బునాదిగాని కాలువకు రూ.70లక్షలతో సేవలను అందించామన్నారు. ఆలేరు ప్రజల రుణం తీర్చుకునేందుకే సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మహేంద్రన్న యువసేన అధ్యక్షుడు వెంకటేష్, పూల శ్రవణ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్, పంతం కృష్ణ, పుట్ట మల్లేషం, గడ్డమీది రవీందర్‌గౌడ్, కుండె సంపత్, పత్తి వెంకటేష్, కౌన్సిలర్లు నర్సింహులు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పాసు పుస్తకాలు ఇవ్వాలి

గుండాల : మండల కేంద్రంలోని 168 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న దళితలకు పట్టాదారు పాసుపుస్తకాలు పట్టాలు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో భూపోరాట సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. 50సంవత్సరాలుగా దళితులు సర్వే నంబర్ 168లో ఉన్న 28ఎకరాల 23గుంటల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారని, తక్షణమే వారికి పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, సీఐటీయూ మండల కన్వీనర్ పోతరబోయిన సత్యనారాయణ, నర్సమ్మ, శోభ, అనిత, యాదగిరి, శ్రీహరి, ఉపేందర్, ఎల్లయ్య, లక్ష్మి, శంకరమ్మ పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్ అన్నారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల నియామకం కోసం అమలు చేస్తున్న రోస్టర్లలో దివ్యాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ జిల్లా కోశాధికారి బోల్లేపల్లి స్వామి, మహిళా కన్వీనర్ కొత్త లలిత, అంజన్. శ్రీలింగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి



భూదాన్‌పోచంపల్లి : నిరసన తెలుపుతున్న ప్రగతిశీల యువజన సంఘం నాయకులు



రామన్నపేట : ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పగుడాల శివమణి డిమాండ్ చేశారు. మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనపై శుక్రవారం పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు ఎలగందుల లావణ్య, ఎలిమినేటి లావణ్య, చల్లా పార్వతి, చల్లా సూరిబాబు, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ డిమాండ్ చేశారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో మణిపూర్ సంఘటనలను నిరసిస్తూ శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో నల్ల కండువాలను ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, నకిరేకంటి గణేష్, ఆవనగంటి నాగేష్, పుల్కరం లింగస్వామి, గూని రాజు, రంగయ్య, పోచబోయిన మల్లేశం, సంజయ్, రాజు, హరీష్, మహేందర్, నరేందర్, కిరణ్, నితిన్, ప్రభాకర్, సురేష్, శ్రీకాంత్, వెంకటేష్, చంద్రశేఖర్, ముఖేష్, బాలక్రిష్ణ, అరవింద్, నవీన్, నిఖిల్ పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన



రాజాపేట : జాల గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ రవికుమార్

భువనగిరి : మండలంలోని నందనం, బోల్లేపల్లి గ్రామాల్లో కూలిపోయిన ఇళ్లను శుక్రవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ పరిశీలించారు. ఆమె వెంట మాజీ జెడ్పీటీసీ సందెల సుధాకర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కళ్లెం రంగయ్య, వనం రమేష్, పంచాయతీ కార్యదర్శి లోకేష్, వార్డు సభ్యులు మట్ట సైదులు, గుంతకండ్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిన ఇళ్లను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు ఉండొద్దన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది శ్రవణ్‌కుమార్, మోహన్ ఉన్నారు.

రాజాపేట: ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను శుక్రవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. జాల గ్రామంలో రెండు, రఘునాథపురంలో రెండు, రేణికుంటలో 1, బొందుగులలో రెండు ఇళ్లు దెబ్బతిన్నాయని తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. దెబ్బతిన్న ఇళ్లల్లో నివసిస్తున్న వారికి తాత్కాలిక వసతిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సలీమ్, సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ, గుంటి మధుసూదన్‌రెడ్డి, గాడిపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజా సమస్యలపై రాజీలేని పోరు

రామన్నపేట : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాట సమితి పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వరికల్ గోపాల్, నాయకులు నన్నూరి శంకర్‌రెడ్డి, బొడ్డుపల్లి కాడయ్య, ఉయ్యాల లింగస్వామి, మహేశ్వరం సుధాకర్, శ్రవన్‌కుమార్, పట్టెడ రమేష్, గ్యార రాజశేఖర్, చంద్రం, సతీష్, పరమేష్, లక్ష్మయ్య మల్లయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో ఇటీవల మృతిచెందిన ఈరపాక యాదయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రకటించిన రూ.15 వేల ఆర్థికసాయాన్ని మాజీసర్పంచ్ పూస బాలనర్సింహ శుక్రవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దగోని వెంకటేశం, మందడి గోపాల్‌రెడ్డి, పబ్బు లింగారెడ్డి, మేడి అంజయ్య, ప్రభాకర్, శంకరయ్య, నర్సింహ, రాఘవులు, మల్లేశం, మచ్చేందర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్: మండలంలోని గుండ్లగూడెం గ్రామానికి చెందిన పూసలోజు రాములు ఇల్లు వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎసీరెడ్డి మహేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట విజయ్‌కుమార్, ఉప సర్పంచ్ రవికుమార్ ఉన్నారు.

పందులను రోడ్లపై తిరుగనివ్వొద్దు

మోత్కూరు : వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపల్ పరిధిలో పందులను రోడ్లపై తిరుగనివ్వొద్దని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం కార్యాలయంలో పందుల యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పందులు రోడ్లపై తిరిగితే పందుల యజమానులకు జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ సి.శ్రీకాంత్ తెలిపారు. వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు 8886883666, 9666166951 నంబర్లను సంప్రదించాలని కోరారు.

కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ధర్నా

సంస్థాన్ నారాయణపురం : కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పీహెచ్‌సీ ఎదుట కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఇటీవల ప్రకటించిన ఎంపీహెచ్‌ఏ నోటిఫికేషన్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మీనా, కీర్తనా, పుష్పలత, అనురాధ, ముత్యాలు, మల్లికార్జున్, రమణ ఉన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలి

ఆత్మకూరు(ఎం): పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలి గోపాల మిత్రలు కృషి చేయాలని పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా సూపర్ వైజర్‌లు మర్రి మహేష్, బండ సాయి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గోపాల మిత్రలకు ఉచిత ఇన్సూరెన్స్ కార్డులను అందచేశారు.

వాహనాల తనిఖీ

అడ్డగూడూరు : మండలంలోని పాటిమట్ల ఎక్స్ రోడ్డులో శుక్రవారం ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనానికి సంబంధించి ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు.

విరిగిన విద్యుత్ స్తంభం

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని గోదుమకుంట పక్కనే ప్రధాన రోడ్డుపై ఉన్న 11కేవీ విద్యుత్ స్తంభం గురువారం రాత్రి విరిగింది. సమీపంలో ఉన్న బైరెడ్డి అనంతరెడ్డి ఇంటి రేకులపై విద్యుత్ వైర్లు పడడంతో మంటలు వచ్చాయి. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. శుక్రవారం విద్యుత్ అధికారుల మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మోత్కూరు : బోర్లా పడుకుని నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

భువనగిరి : ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని గ్రామపంచాయతీ ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి పాండు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న కార్మికుల చేస్తున్న సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు లేకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడుతుందన్నారు. కార్యక్రమంలో గణపతిరెడ్డి, యాదమ్మ, ఈశ్వర్, స్వామి, ఐలయ్య, శంకర్, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కార్మికులు బోర్లా పడుకుని దండాలు పెడుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్మికుల యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సూరారం భాస్కర్, మండల శాఖ అధ్యక్షుడు సూరారం నాగయ్య, కార్మికులు సైదులు, లక్ష్మి, శైలజ, గణేష్, ధనుంజయ్య, పరశురాములు, బుగ్గమ్మ, స్వామి, సుదర్శన్, కృష్ణ, అంజయ్య, శివరాజు, యాదయ్య పాల్గొన్నారు.

వలిగొండ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఆయన తన మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. వంటావార్పుకు దాత సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేబోయిన వెంకటేశం,కొండే నర్సింహ, సూరారం మధు, చేర్కు అంజయ్య, నిలరాజు, తాల్ల సత్యం, శ్రీనివాస్, స్వామి, ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, దేశపాక అంజయ్య, గంగపురం సురేందర్, పాలేపాక లలిత, ఇక్కుర్తి, పుష్ప, బుంగమట్ల శంకరయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. న్యాయమైన తమ సమస్యలు పరిష్కరించాలని పలువురు పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మల్లయ్య, శివ, సోమన్న, అవిలయ్య,బీరప్ప, సజ్జు, నర్సింహ, చంద్రయ్య, మారెమ్మ పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

తుర్కపల్లి: ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లేపాటి లక్ష్మీనర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో సమ్మెలో పాల్గొనకుండా పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ నడుపుతున్న కార్మికుడిని శుక్రవారం పంచాయతీ కార్మికులు అడుకున్నారు. నిరవధిక సమ్మెకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు స్వామిగౌడ్, శ్రీశైలం, క్రిష్ణ, శేఖర్, మల్లేశ్, ప్రశాంతి, భువనేశ్వరీ, బాలాజీ, సురేశ్, యాదయ్య, భాగ్యమ్మ, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో చాంద్‌పాషా, లింగస్వామి, ఉపేందర్, బాబు, శారద, శంకర్, స్వామి, పద్మ, నర్సింహ, రాణి, శైలజ, యాదమ్మ, రామచంద్రం, నరేశ్, లక్ష్మమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. కార్యక్రమంలో కార్మికులు పరుశరాములు, శేఖర్, యాదగిరి, సురేష్, రాములు, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : తమ సమస్యలు పరిష్కరించాలంటూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో తుక్కాపురం సర్పంచ్ దయ్యాల రాజు పాల్గొని సంఘీభావం తెలిపారు. సమ్మెలో కార్మికులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మెలో భాగంగా శుక్రవారం కార్మికులు ఉరి తాళ్లు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గాడి శ్రీనివాస్, యాదమ్మ, ఈశ్వర్, బాలయ్య, రమేష్, పత్యా, గోపి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు



మోత్కూరు : ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ వాగు



ఆత్మకూరు (ఎం)లో బిక్కేరు వాగు చెక్ డ్యామ్ వద్ద ప్రవహిస్తున్న వరద



భూదాన్‌పోచంపల్లి : జూలూరు వద్ద బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న వరద

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని జూలూరు–రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న లోలెవల్‌బ్రిడ్జి పై నుంచి శుక్రవారం కూడా వరద ఉధృతి కొనసాగింది. దీంతో జూలూరు మీదుగా బీబీనగర్, భువనగిరికి రాకపోకలు బందయ్యాయి. ప్రజలు పెద్దరావులపల్లి మీదుగా భువనగిరికి వెళ్తున్నారు. ప్రభుత్వం ఇక్కడ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టకపోవడం, పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

రాజాపేట : మండలంలోని బేగంపేట వాగులో వరద ఉధృతి శుక్రవారం కొనసాగింది. వరద ఉధృతికి వాగుపై ఉన్న కల్వర్టు కొట్టుకుపోయింది. పొట్టిమర్రి కల్వర్టుపై వరద ప్రవాహం ఎక్కువ కావడంతో వాహనాలు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా పోలీసులు కంప ఏర్పాటు చేశారు. దీంతో బేగంపేట నుంచి వెళ్లే సికింద్రాబాద్, హైదరాబాద్ బస్సులు, రాజాపేట నుంచి యాదగిరిగుట్టకు వెళ్లే బస్సులు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

ఆత్మకూరు(ఎం): మండలంలో శుక్రవారం ఉదయం మోస్తారు వర్షం కురిసింది. దీంతో పలు చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి చేలలో నీరు చేరి పత్తి మొక్కలు ఎర్రబారిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిక్కేరు వాగులో వరద ఉధృతి కొనసాగుతుంది.

మోత్కూరు : మండలంలోని పొడిచేడు, నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామాల మధ్య గల బ్రిడ్జి వద్ద శుక్రవారం మూసీ పరవళ్లు తొక్కుతుంది. ఎగువ ప్రాంతాన వర్షాలు కురవడంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది.

బీబీనగర్: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ శివారులో బునాదిగాని కాల్వకు శుక్రవారం గండి పడింది. దీంతో సమీప ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి చేరింది. గ్రామానికి చెందిన బన్ని అనే యువకుడికి పాము కరవడంతో గురువారం రాత్రి ఆస్పత్రికి తరలించారు. కాల్వ గండిని సక్రమంగా పూడ్చకపోవడంతో తిరిగి కాల్వకు గండి పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. జియాపల్లి తండాలోని రెండు ఇళ్లు కూలిపోగా ఒకరికి గాయాలయ్యాయి. జైనపల్లి వద్ద చెరువులు అలుగులు పోస్తున్నాయి. రుద్రవెల్లి, రావిపహాడ్ తండా వద్ద వంతెనల పైనుంచి నీటి ఉధృతి తగ్గడంతో రాకపోకలు సాగుతున్నాయి. మండలంలోని కొండమడుగు గ్రామంలోని చెరువు అలుగుపోయడంతో గ్రామస్తులు చెరువు మత్తడి వద్ద శుక్రవారం పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లతారాజేష్‌బాబు, ఉప సర్పంచ్ కృష్ణవేణిగోపాల్, కార్యదర్శి అలివేలు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



బీబీనగర్ : కొండమడుగు చెరువు అలుగు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

అనుమతులు లేకుండా ఎరువులు అమ్మితే చర్యలు

బొమ్మలరామారం : ప్రభుత్వ నిబంధలనకు విరుద్ధంగా విత్తనాలు, ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి పద్మ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వెస్టేజీ కంపెనీకి చెందిన బయో ఆర్గానిక్ ఎరువులను అనుమతి లేకుండా అమ్మకాలను జరుపుతున్నారనే సమాచారంతో అడ్డుకున్నట్లు తెలిపారు.సుమారు లక్ష రూపాయల విలువైన ఎరువులను, వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌లో అప్పగించి ఫిర్యాదు చేసినట్లు ఏఓ పద్మ తెలిపారు.

హామీల అమలులో విఫలం

బొమ్మలరామారం : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఏక కాలంలో రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పున్నమ్మ, రమేష్,మల్లేష్, బాల్ నర్సింహ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు

భువనగిరి : కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం అన్నారు. శుక్రవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యకర్తలను మోసం చేసిన నాయకులు ఉన్నారు గాని నాయకులను మోసం చేసిన కార్యకర్తలు లేరన్నారు. రాబోయే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన పార్టీని వీడొద్దన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శినుచ్చు నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శులు ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, మండల ఉపాధ్యక్షుడు చుక్క స్వామి, చిరంజీవి నాయక్, శ్రీను, మచ్చ పాండు, నరసింహ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామన్నపేట : మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల కళాశాల, పాఠశాలలో ఖాళీగా ఉన్న ఫి జిక్స్ అధ్యాపక పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టులకు ఎమ్మెస్సీ బీఈడీ చేసిన ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.